## భారీ వర్షాలతో కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 20, ప్రభాతవార్త :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన పేర్కొంటూ వర్షాలు విస్తారంగ కురుస్తున్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగ ఉండాలని, ఆస్థినష్టం, ప్రాణనష్టం వంటివి జరగకుండ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలతో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా అధికార యంత్రాంగం ఎదుర్కొనటానికి సిద్దంగ ఉండాలన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నెంబరు 9492409781ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తం ఎడతెరిపి వర్షాలు కురుస్తున్నందున మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధికారులు, ప్రజలు అప్రమత్తంగ ఉండాలని కలెక్టర్ అన్నారు. సమస్యలు ఉంటే వెంటనే గ్రామస్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని, అదే విధంగ మండల, జిల్లా స్థాయి అధికారులకు కూడ సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. కూలిపోయే ఇళ్లలో ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రజలు జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్‌రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగ ఉండాలని, 24గంటల పాటు కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# జోరు వాన



భారీ వర్షానికి జలమయమైన కాలనీ.

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- చెరువులను తలపించిన కాలనీలు
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

**తాండూరు, జూలై 20, ప్రభాతవార్త:** తాండూరులో జోరువాన కురిసింది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. పలు కాలనీలు వర్షపు నీటితో నిండి చెరువులను తలపించాయి. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా కాగ్నా, కాకరవేణి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. తాండూరు మండల పరిధిలోని బెల్కటూర్, ఐనెల్లి, పెద్దెముల్ మండలంలోని గాజీపూర్ తదితర వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిదంగా తాండూరు పట్టణంలోని సాయిపూర్. తులసీనగర్, భవానీ నగర్, ఆదర్శనగర్ పాతకుంట, గొల్లచెరువు తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. కాలనీలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఇళ్ల చుట్టూచేరిన వర్షపు నీటితో చిన్న పాటి చెరువులను తలపించాయి. పలు కాలనీల్లో మురుగు కాల్వలు దెబ్బతిన్నాయి. పట్టణంలోని పలు చోట్ల రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారీ గుంతల్లో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొన్నారు. మరోవైపు వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాండూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. పట్టణ పరిధిలో ఎవైనా ఇబ్బందులు ఉంటే టోల్‌ఫ్రీ నెం. 08411-272021కు సమాచారం అందించాలని మున్సిపల్ అధికారులు సూచించారు. 24గంటల పాటు టోల్‌ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుందని మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి మీడియాకు చెప్పారు.



## పాఠశాలలో ప్రవేశాలకు డ్రా పద్ధతిన ఎంపిక



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో బెస్ట్ అవైలేబుల్ పాఠశాలల్లో ప్రవేశాల కొరకు డ్రా పద్దతిన విద్యార్థులను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపికలు నిర్వహించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బెస్ట్ అవైలేబుల్ పాఠశాలల్లో ప్రవేశాల కొరకు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఒకటవ తరగతిలో ప్రవేశాల కొరకు 139 విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, అందులో 88 మంది విద్యార్థులును లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందిన అలాగే 5వ తరగతిలో మొత్తం 61 మంది విద్యార్థులకు 61 విద్యార్థులను ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఈనెల 22ర శనివారం ఎంపిక పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి అభివృద్ధికి సహకరించండి

### -మంత్రి హరీష్ రావును కోరిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



మంత్రి హరీష్ రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి జూలై20, ప్రభాతవార్త :** కల్వకుర్తి అభివృద్ధికి సహకరించాలని మంత్రి హరీష్ రావును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కలిసి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కల్వకుర్తి 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్థల సేకరణ చేసి 3ఎకరాల భూమి వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించిన్నట్లు తెలిపారు. ఆమనగల్ 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి కోరుతూ వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. కల్వకుర్తి పోతుల పథకంలో భాగంగా జంగారెడ్డిపల్లి నుంచి మాడ్గుల నాగిల్ల వరకు వెళ్లే కెఎల్‌ఐ-డి-82 కాలువలలో భూములు కొల్పోయిన రైతులకుఉ పరిహారంగా 16 కోట్ల 50 లక్షల రూపాయలను విడుదల చేయాలని అలాగే వెల్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 50లక్షల రూపాయలను మంజూరు చేయాలని కడ్తాల్ నుంచి పడకల వరకు 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించే బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. మంత్రి హరీష్ రావు కల్వకుర్తి అభివృద్ధి సానూకూలంగా స్పందించనట్లు ఆయన పేర్కొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి కాంగ్రెస్

### -టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి



టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న కోహెడలారీ డ్రైవర్స్ సంక్షేమ సఘం సభ్యులు

**ఇబ్రహీంపట్నం, జులై 20, ప్రభాతవార్త:** వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కళ్లెం జంగారెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో కొహెడకు చెందిన లారీ డ్రైవర్స్ సంక్షేమ సఘం సభ్యులు సుమారు రెండువందల మంది మర్రి నిరంజన్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కొహెడకు చెందిన లారీ డ్రైవర్స్ సంక్షేమ సఘం సభ్యులు కాంగ్రెస్‌లో చేరడం హర్శనియమన్నారు. లారీ డ్రైవర్లకు తన సోంత ఖర్చులతో జీవిత భీమా సౌకర్యం కల్పిస్తానని భరోసనిచ్చారు. తనను అదరించేవారికి అండగా నిలుస్తానని అన్నారు. కార్యక్రమంలో లారీ డ్రైవర్స్ సంక్షేమ సఘం అధ్యక్షులు మహేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రదాన కార్యదర్శి శ్రీనివాస్, బీరప్ప, వెంకటేష్ గౌడ్, సంతోష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, పండాల వంకర్ గౌడ్, ఏదుల్ల జంగారెడ్డి భూపతిగల్ల రాజు, పాండు రంగారెడ్డి, సుదాకర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, తదితరులుప్పారు.

## పోచారం మున్సిపల్‌లో నాలాలు, చెరువు కుంటలను పరిశీలించిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 20, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలో పలు చోట్ల వర్షపునీటితో నిలిచిన లోతట్టు ప్రాంతాలు, నాలాలను గురువారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో పర్యటించి గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలతో పాటు నాలాలు నిండిపోయి పొంగిపోర్లుతున్నాయని అన్నారు. ప్రధానంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్న పిల్లలను బయటకు పంపించవద్దని కోరారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన నైపథ్యంలో మున్సిపల్ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని అనవసర రాకపోకలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ తీగలు, చెట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని పాత భవంతుల్లో నివసించేవారు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర మైతే మున్సిపల్ సిబ్బంది సహాయసహకారాలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో గల నాలాలను, మ్యాన్‌హోల్‌లను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో స్థానిక అసోసియేషన్ అధ్యక్షుడు కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు తన వార్డులో పర్యటించి రోడ్లపై నిలిచిన వర్షపునీటిని సిబ్బంది సహాయంతో తొలగింపజేశారు. కురుకుపోయిన నాలాలు, మ్యాన్‌హోల్‌లను పరిశీలించి వర్షపునీరు సాఫీగా బయటకు వెళ్లిపోయేవిధంగా చర్యలు చేపట్టినట్లు కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు తెలిపారు.



అన్నోజిగూడలో వర్షపునీరు సాఫీగా బయటివెళ్లే విధంగా చేపట్టిన చర్యలను పరిశీలిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### -ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### - జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలియజేశారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గురువారం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ....ప్రజలకు పశువులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా గ్రామాలు మున్సిపాలిటీలలో శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న గృహాలను గుర్తించి అందులో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఎంపిఓలు, మున్సిపల్ కమిషనర్లు, వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రజలకు, ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల కారణంగా రోడ్లపై నీళ్లు నిలవకుండా అన్ని మున్సిపల్ గ్రామపంచాయతీల పరిధిలో మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, వర్షపు నీరు సాఫీగా మురికి కాల్వల గుండా ప్రవహించేలా చూడాలన్నారు. విద్యుత్ స్తంబాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్న చెట్లను గుర్తించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పరిశీలించుకుంటూ ఎప్పటికప్పుడు తక్షన చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ ప్రమాదాల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. తప్పిదాల వల్ల ప్రమాదాలు జరిగినట్లయితే సంబంధిత అధికారులపై తీవ్ర చర్యలు చేపట్టడం జరుగుతందని కలెక్టర్ హెచ్చరించారు. త్రాగునీరు కలుషితం కాకుండా మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి లీకేజీలను పరిశీలించుకోని, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రతి రోజు క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలన్నారు. వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులు భారీ వర్షాల కారణంగా పంట నష్టం జరగకుండా వారికి ఎప్పటిప్పుడు అవసరమైన సూచనలు సలహాలను క్షేత్రస్థాయిలో ఉండి అందించాలని అన్నారు. పంచాయతీరాజ్ ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు రోడ్లను పరిశీలించుకుంటూ నీటి ప్రవాహం వల్ల రోడ్లు తెగిపోయే ప్రమాదం ఉన్నందున అట్టి ప్రాంతాల వద్ద వీఆర్ఏ, పోలీస్ కానిస్టేబుల్‌లను ఏర్పాటు చేసి ప్రజలు అటువైపు వెళ్లి ప్రమాదాలలో చిక్కుకోకుండా 24/7 ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెగిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడ్డ రోడ్లను వర్షం తగ్గిన వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించాలని అన్నారు. నీటి పారుదల శాఖకు సంబంధించిన చెరువుల సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో ఉండి పరిశీలించుకోవాలని చెరువులకు బుంగపడి కట్టలు తెగిపోయే ప్రమాదం ఉంటే ఇంజనీరింగ్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం రెండు రోజుల సెలవు ప్రకటించినందున సెలవుల అనంతరం హెడ్మాస్టార్లు ముందస్తుగా పాఠశాలలను పరిశీలించుకున్న పిదప విద్యార్థులకు పాఠవాలలోకి అనుమతించాలని అన్నారు. ప్రమాదకరంగా ఉన్న పాఠశాలల నుండి విద్యార్థులను వేరే స్థలాలలో కూర్చోబెట్టాలని సూచించారు. విద్యార్థులకు మంచి మధ్యాహ్న భోజనంతో పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని అన్నారు. ఎస్సీ బిసి మైనారిటీ వసతి గృహాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సంక్షేమ శాఖల అధికారులు ప్రమాదకరంగా ఉన్న వసతి గృహాలను గుర్తించి అందులో ఉండే విద్యార్థులను వేరే ప్రాంతాలకు తరలించాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులందరూ పూర్తి బాధ్యతతో క్షేత్రస్థాయిలో ఉండి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ఎప్పటిప్పుడు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శీతా సాయిలో చేపడుతున్న పనులు ఫోటోలు తీసి తన వాట్సాప్‌కు పంపించాలన్నారు.

### కలెక్టరేట్లో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు

భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయం కోసం 24/7 కాల్ సెంటర్‌ను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రజలకు అత్యవసర సహాయం కోసం 7995061192కు సంప్రదించి సాయం పొందాలన్నారు. భారీ వర్షాలు కారణంగా జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఏమైనా సమస్యలు తలెత్తితే తక్షణ సహాయానికి కాల్ సెంటర్ నంబర్‌కు ఎప్పుడైనా సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపివోలు, ఇరిగేషన్ పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల హౌస్ అరెస్టులు

**షాద్‌నగర్, జూలై 20, (ప్రభాతవార్త) :** బీజేపీ కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో చేపట్టే కార్యక్రమానికి షాద్‌నగర్ నుంచి బీజేపీ నాయకులు తరలి వెళ్లకుండా ఉండేందుకు పోలీసులు గురువారం ఉదయమే స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, విజయ్‌కుమార్ తదితర బీజేపీ నాయకులను హౌస్ అరెస్టులు చేశారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారిని సీఐ ప్రతాప్ లింగం సూచనల మేరకు కానిస్టేబుల్స్ స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని అందుకు నిదర్శనమే ఈ అరెస్టులు అని వారు విమర్శించారు. ముఖ్యంగా పేద ప్రజలకు ఇవ్వాల్సి న డబుల్ బేడ్‌రూంలను పేదలకు అందించకుండా గత 9 సంవత్సరాల నుంచి ఊరిస్తున్నాడు తప్ప ఏ ఒక్కరికి ఇవ్వడం లేదని వారు ఎద్దేవా చేశారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నేడు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ కార్యక్రమానికి తరలి వెళ్తుంటే అన్యాయంగా అక్రమంగా అరెస్టులు చేయిస్తున్నారని, ఇదీ ప్రజాస్వామ్య విరుద్ధమని వారు మండి పడ్డారు. పోలీసులు ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి అధికార పార్టీ నాయకుల తొత్తులుగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్లపై కూర్చొని ధర్నాలు చేయోచ్చు కాని బీజేపీ పార్టీ నాయకులు వారి తప్పులను ఎత్తిచూపిస్తే అరెస్టులు చేస్తున్నారని ఇదేక్కడి పాలన అని వారు మండి పడ్డారు. బీద ప్రజలకు ఇవ్వాల్సి న డబుల్ బేడ్ రూం ఇండ్లను తామపార్టీ నాయకులమంతా చూడడానికి వెల్దామని అనుకుఉన్నామని, ఆకారణంగా కార్యకర్తలను, నాయకులను అరెస్టులు చేశారని వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు అన్ని చూస్తున్నారని, దౌర్జాన్య పాలనకు చరమ గీతం పాడే సమయం ఆసన్నమైందని వారు హెచ్చరించారు. అరెస్టులు అయిన వారిలో మిథున్‌రెడ్డి, ఋుషికేష్, తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు

## మైనింగ్ పరిశ్రమ వద్దంటే వద్దు అంటున్న గ్రామస్థులు

### - సిద్దాపూర్‌లో మైనింగ్ లీజ్ పై ప్రజాభిప్రాయ సేకరణ

**షాద్‌నగర్, జూలై 20, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండల పరిదిలో ఉన్న సిద్దాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 361లో 10.117 హెక్టార్లలో మైనింగ్ నిర్వహించుకోవడానికి రఫ్ స్టోన్, రోడ్డు మెటల్ గని సంస్థలకు లీజ్ కోసం గురువారం మైనింగ్ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న సిద్దాపూర్, కొడిచెర్ల, వైయం తండాలకు చెందిన ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామ పెద్దలు అందరూ ముక్తకంఠంతో మకు వద్దంటే వద్దు ఈ మైనింగ్ పరిశ్రమ అంటూ అధికారులకు తెల్చి చెప్పారు. ఇప్పటికే గ్రామం చుట్టు పక్కల ఉన్న కంపెనీలతోనే అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఇకనైనా వీటిని ఆపివేయాలని వారు కోరారు. మైనింగ్ పరిశ్రమల వల్ల మా గ్రామాలు పూర్తిగా నష్టపోయాయని, పంట పొలాలు రాళ్ల రప్పలతో దర్శనమిస్తున్నాయని, ఇండ్లకు పగుళ్ల ఏర్పాడి ఉండటానికే బయపడాల్సి న పరిస్థితులు తెలుత్తుతున్నాయని వారు భాయందోళనలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలు కావాల్సి వస్తుందని ఇకనైనా ఈ మైనింగ్‌లను ఈ ప్రాంతాల్లో ఏర్పాటుచేయొద్దని వారు అధికారులను వేడుకున్నారు. తమ అభిప్రాయాలతో ఏకీభవించి ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చాలని వారు అధికారులను వేడుకున్నారు. అనంతరం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిన అధికారులు మీ అభిప్రాయాలను ఉన్నతాధికారులకు చేరవేస్తామని వారు తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టారు.



తమ అభిప్రాయాలను అధికారులకు వివరిస్తున్న గ్రామస్థులు.

## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మధుయాష్కి గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కమిటీ సభ్యులు

**కందుకూరు, జులై 20, ప్రభాతవార్త:** అవినీతిలో కూరుకుపోయిన కేసిఆర్ ప్రభుత్వంపై విసిగి పోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రేస్ వైపు చూస్తున్నారని రాబోయే రోజులలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజల ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిసుతందని కాగ్రేస్ పార్టీ ప్రచార కమిటీ కార్య నిర్వాహక సభ్యులు మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, పార్టీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు పిఎసిఎస్ మాజీ చేర్మెన్ సరికొండ మల్లేష్‌యాదవ్ లు పేర్కొన్నారు. ప్రచార కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా గురువారం కమిటీ చేర్మెన్ మదుయాష్కిగౌడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ప్రజా సంక్షేమమే ద్యేయంగా పాలన అందించిన కాంగ్రేస్ పార్టీకి అధికారం కొత్తకాదని ఇటీవల కాలంలో కొత్తపార్టీల మాయమాటలతో మోసపోయిన ప్రజలు గోసపడ్డారన్నారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలవి మాటల ప్రభుత్వాలు మాత్రమేనని చేతలు ప్రభుత్వాలు కావని ప్రజలు గ్రహించారని ప్రజలంతా మల్లీ కాంగ్రేస్ పార్టీ పాలన కావాలని కోరుకుం టున్నారని ప్రజలంగా కాంగ్రేస్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి తేవడానికి రాష్ట్ర ప్రచార కమిటీ చేర్మెన్ మదుయాష్కిగౌడ్ నాయకత్వంలో పనిచేస్తు ప్రజల అకాంక్షలను నెరవేర్చే దిషగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ టి జగదీశ్వర్‌రెడ్డి, కె మదన్‌పాల్‌రెడ్డి, ఎ జగదీశ్‌బాబు, ఏనుగు జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన నాగారం మున్సిపల్ కమిషనర్

**కీసర, జులై20, ప్రభాతవార్త:** నాగారం మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేంద్రకుమార్ గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీని నియోజకవర్గంలోనే నెంబర్‌వన్ స్దానంలో ఉంచడానికి కృషి చేయాలన్నారు.

## దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌గా రాజమల్లయ్య బాధ్యతలు



నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్‌ను శాలువాతో సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్లు

**కీసర, జులై20, ప్రభాతవార్త:**

దమ్మాయిగూడ మున్సిపల్ నూతన కమీషనర్‌గా రాజమల్లయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ కమీషనర్‌గా పనిచేసిన స్వామి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజమల్లయ్యకి మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, డిఈఈ చిరంజీవులు, మేనేజర్ వెంకటేశం, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు, కౌన్సిలర్లు వసుపతి రమేష్‌గౌడ్, రామారం శ్రీహరిగౌడ్, వరగంటి వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వర్షం కారణంగా కాలనీలలో నిలిచిన నీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జులై20, ప్రభాతవార్త:**

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కోరారు. గురువారం మున్సిపల్ పరిధిలోని బిఎంఆర్ కాలనీ కమాన్ దగ్గర తిరిగి పరిశీలించారు. రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించడంతో పాటు వర్షాలకు రహదారులు చిత్తడిగా ఉండటాన్ని గమనించారు. వెంటనే రహదారులకు ఇబ్బందులు కలుగకుండా నీటిని వదిలి వేసేలా చర్యలు తీసుకున్నారు. భారీ వర్షాలు పడుతుండటంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని కోరారు. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేంద్రకుమార్, నాయకులు అన్నంరాజు సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు కేటాయించాలని మంత్రికి వినతి



నిధులు కేటాయించాలని మంత్రిని విన్నవించుకుంటున్న ఉపసర్పంచ్ కొల్కూరి మహేష్

**కీసర, జులై20, ప్రభాతవార్త:**

అంకిరెడ్డిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించాలని ఉపసర్పంచ్ కొల్కూరి మహేష్ గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించి 10 లక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మహేష్ మాట్లాడుతూ డ్రైనేజీ పనులకు, సీసీ రోడ్లు, ఎస్సీ కాలనీలో గుడి పనుల మరమ్మత్తులు చేయడానికి త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుర్రాల నాగేష్, ఇస్తారి, బాలరాజు, కొల్కూరి లింగేశ్వర్, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సింగారం నారాయణ, నాయకులు కొల్కూరి పవన్, ఇరాన్నోల బాలు, బాలయోల్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ రాజేంద్రకుమార్‌ని సన్మానించిన కౌన్సిలర్



కమిషనర్ రాజేంద్రకుమార్‌ని సన్మానిస్తున్న 15 వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి

**కీసర, జులై20, ప్రభాతవార్త:**

ప్రజల సహకారంతో నాగారం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని కమీషనర్ రాజేంద్రకుమార్ తెలిపారు. గురువారం 15 వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి నూతనంగా వచ్చిన కమీషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మోకు జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కండ్లకోయలో సమస్యలు పరిష్కరించాలి

**-మాజి సర్పంచ్ నరేందర్‌రెడ్డి డిమాండ్**

**మేడ్చల్, జులై 20. ప్రభాతవార్త :**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో సమస్యలు పరిష్కరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆ గ్రామ మాజి సర్పంచ్, బిఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రసిడెంట్ నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశాడు. గ్రామంలో గురువారం పర్యటించి పలు సమస్యలను గుర్తించి ప్రజలతో కలిసి మాట్లాడిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కండ్లకోయ గ్రామం గతంలో సర్పంచ్‌లు చేపట్టిన అభివృద్ధికి ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలిచిందని అన్నాడు. కాని నేడు మున్సిపల్ ఏర్పడిన అనంతరం సమస్యలను పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపాడు. మున్సిపల్ పరిధిలో గ్రామానికి ఇద్దరు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులుగా కొనసాగుతున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నాడు. వీధి దీపాలు సక్రమంగా పని చేయవని, కరంట్ సమస్య విపరీతంగా ఉందని, పారిశుధ్య పనులు కొనసాగడం లేదని, నీటి కొరత, సీసీ కెమరాలు లేకపోవడం లాంటి సమస్యలు అనేకం ఉన్నాయన్నాడు. గ్రామంలో నూతనంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల అనంతరం మట్టిని సక్రమంగా పూడ్చకపోవడంతో వట్టి బురదగా మారి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారని, వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశాడు.



గ్రామంలో పర్యటించి సమస్యలను చూపిస్తున్న నరేందర్‌రెడ్డి

## అక్రమ నిర్మాణాలపై, వెంచర్లపై ఫిర్యాదులు చేసినా అధికారుల స్పందన కరవు

**-శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిల ఆందోళన**

**శామీర్‌పేట, జులై 20, ప్రభాతవార్త**

అక్రమ నిర్మాణాలపై, అక్రమ వెంచర్లపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవటం, గత నాలుగు సంవత్సరాల నుంచి ఫిర్యాదులు ఇవ్వటం తప్ప, వాటి పరిష్కారానికి నోచుకోలేదని బొమ్మరాసిపేట్ గ్రామ ఎంపిటిసి సభ్యురాలు ఎస్.ఇందిర, అలియాబాద్ ఎంపిటిసి సభ్యులు కోదూరి అశోక్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. బొమ్మరాసిపేట్‌లో అక్రమాలు కొనసాగుతున్న పట్టించుకోవటం లేదని, ఈ విషయంలో డిపిఒ కూడ దాటవేస్తున్నారని అనుమతులు ఇస్తున్నారని ఎంపిటిసి ఇందిర ఆరోపించారు. అదే విధంగ అలియాబాద్‌లో కొత్తగ ఏర్పాటు చేసిన ఓ వెంఛర్‌లో బావులను మట్టితో పూడ్చి ప్లాట్లను తయారు చేశారని భవిషత్‌లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నట్లు హెచ్‌ఎండిఎ, గ్రామపంచాయతీ అధికారులు విచారణ జరిపి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండ ముందస్తుగ చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి కోదూరి అశోక్ కోరారు. సంబంధిత అధికారులు పరిశీలించకుండానే అనుమతులు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. గురువారం శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, వైస్‌ఎంపిపి సుజాత, ముగ్గురు ఎంపిటిసిలు కోదూరి అశోక్, ఎస్.ఇందిర, ఎ.ఇందిరలు, కేవలం ఒక సర్పంచు గుర్క కుమార్‌యాదవ్ మాత్రమే పాల్గొనటంతో సభలో ప్రజాప్రతినిధుల కొరత ఏర్పడిందని చెప్పవచ్చు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐ, మరి కొందరు పాల్గొనగా, కొన్ని శాఖల అధికారులు ఈ సర్వసభ్య సమావేశంకు గైర్హాజరు అయ్యారు. బొమ్మరాసిపేట్‌లో పోస్టాఆఫీస్ వారు ఆసరాఫింఛన్ల లబ్దిదారులకు నెలకు 2016రూపాయలు ఇవ్వాల్సి ఉండగ లబ్దిదారులకు 2వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారని అధికారులు పట్టించుకోరా అంటూ ఎంపిటిసి ఇందిర సర్వసభ్య సమావేశంలో అధికారులను ప్రశ్నించారు. బుక్ కోసం అంటూ 200రూపాయలు కూడ వసూల్ చేశారని ఆమె పేర్కొన్నారు. దీంతో బొమ్మరాసిపేట్, బాబగూడ, ఉప్పరిపల్లి గ్రామాల లబ్దిదారులకు అన్యాయం జరుగుతుందని ఆమె అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనికి ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిడిఓ జి.వాణిలు స్పందిస్తూ ఆసరా ఫింఛన్లను నిబంధనల ప్రకారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులు సందర్శించి విచారణ జరిపి నివేధిక ఇవ్వాలని ప్రభుత్వం అందజేసే ఆసరా ఫింఛన్లను లబ్దిదారులకు సరిగ్గా ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. వర్షాలు కురుస్తున్నందున పాఠశాలల భవనాల పరిస్థితిని శిథిలావస్థలో ఉన్నాయా.. ఇబ్బందికరంగ ఉంటే పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సభ్యులు ఎంపిపికి, ఎంపిడిఓకు,



శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, వైస్‌ఎంపిపి సుజాత, ఎంపిడిఓ జి.వాణిల దృశ్యం

ఎంఇఒకు సూచించారు. వర్షాకాలంతో వర్షాలు కురుస్తున్నందున ప్రజలు రోగాల బారిన పడకుండ త్రాగునీటిని వేడి చేసి త్రాగేలా చూడాలని, వర్షం నీరు, బురద నీరు నిల్వ ఉండకుండ చూడాలని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యకేంద్రం సంబంధిత అధికారి సభ్యులకు సూచించారు. మలేరియా, డెంగ్యూ రోగాల బారిన ప్రజలు పడకుండ చూడాలని ఆయన ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ కార్మికులు, వర్కర్స్ సమ్మె చేస్తున్నందున వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సర్వసభ్య సమావేశంలో పంచాయతీ కార్మికులు, వర్కర్స్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించటానికి తీర్మాణం చేయాలని ఎంపిటిసిలు కోదూరి అశోక్ కోరగ, ఆయనతో పాటు ఎంపిటిసిలు ఎస్.ఇందిర, ఎ.ఇందిర, వైస్‌ఎంపిపి సుజాతతో పాటు ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు కూడ సానుకూలంగ స్పందించారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వసభ్య సమావేశంలోకి గ్రామపంచాయతీల కార్మికులు, వర్కర్స్ కూడ విచ్చేసి ఎంపిపి డి.ఎల్లుబాయిబాబును, ఎంపిడిఓ, ఎంపిఓను కలిసి మా సమస్యలు పరిష్కరించాలని కోరారు. తుర్కపల్లిలో పాత గ్రామపంచాయతీ భవనం పై నుంచి విద్యుత్ 11కెవి లైన్ లూజ్‌వైర్లుగా ప్రమాదాన్ని పొంచిఉన్నట్లు వైస్ ఎంపిపి సుజాత విద్యుత్ అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలియాబాద్‌లో విద్యుత్ వైర్ల లైన్‌లు లూజ్‌గ ఉండి ప్రమాదాలను పొంచి ఉన్నట్లు, ప్రమాదాలు జరగకముందే వాటిని సరిచేయాలని ఎంపిటిసి కోదూరి అశోక్ సబ్ ఇంజనీర్‌కు సూచించారు. విద్యార్థులకు, లబ్దిదారులుకు కుల, ఆదాయ, నివాస సర్టిఫికెట్లు సకాలంలో ఇవ్వాలని, ఇబ్బందులు రాకుండ చూడాలని రెవెన్యూ గిర్దావర్‌కు ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలో వారితో పాటు మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## రాచరిక, నియంత కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాలి



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపి మండలశాఖ అధ్యక్షులు ప్రవీణ్‌రావు, ఎంపిటిసి శోభారాణి తదితరులు

**ఘట్‌కేసర్, జులై 20, ప్రభాతవార్త:**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు-కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బాటసింగారంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల సందర్శన కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు బిజెపి నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని పలువురు బిజెపి ప్రజాప్రతినిధులు, నాయకులను వారి ఇళ్ల వద్దకు పోలీసులు తెల్లవారు జామునే వెళ్లి అదుపులోకి తీసుకొని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసి శోభారాణి, మండల శాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణరావులతో పాటు మున్సిపల్, మండల నాయకులను స్టేషన్‌కు తరలించారు. బాటసింగారం వెళ్లకుండా నేతలను అడ్డుకొని పీఎస్‌లో పెట్టగా ముందస్తు అరెస్ట్‌లపై వారు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రెండుపడక గదుల ఇళ్ల కోసం 18 లక్షల మంది పేదలు ధరఖాస్తు చేసుకున్నారని, మేడ్చల్ జిల్లాలో 80 వేలకు పైగా ఇళ్లులేని నిరుపేదలు మీసేవా కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారని. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ ప్రాంతాల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల నిర్మాణాలు జరిగాయని పూర్తయి 3 ఏళ్ల గడుస్తున్నా అర్హులైకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. కేసీఆర్ సర్కార్‌ను మేలుకొల్పడానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటన చేయాలని చూస్తే సర్కార్ అడ్డుకొని నిర్బంధించడం గర్హనీయమన్నారు. జిల్లా కార్యవర్గసభ్యులు సోమసాని రమేశ్, ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు చుక్కల రవిశంకర్, మండల ప్రధాన కార్యదర్శులు రాచకట్ల శ్రీశైలం, కొటగిరి ప్రభంజన్‌గౌడ్, నాయకులు కళ్లెం రవికాంత్‌రెడ్డి, ఏనుగు మశ్చేంధర్‌రెడ్డి, బసవ రాజుగౌడ్, విక్రాంత్‌రెడ్డి, ఏనుగు సధాశివరెడ్డి తదితరులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌లో సాయంత్రం వరకు ఉంచి అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.

**..రాష్ట్ర నాయకులను ఘట్‌కేసర్‌కు తరలింపు..**

బాటసింగారం వెళ్లకుండా వివిధ ప్రాంతాల్లో పలువురు బిజెపి రాష్ట్ర నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బిజెపి రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్రకార్యవర్గసభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అంజయ్యయాదవ్, రాష్ట్ర కార్యదర్శి పాలకూరి ఎలెంద్ర, బాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, సాయికిరణ్, ప్రశాంత్ తదితరులను అదుపులోకి తీసుకొని ఘట్‌కేసర్ పీఎస్‌కు తరలించి సాయంత్రం విడుదల చేశారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**



చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరంను ప్రారంబించిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**చేవెళ్ల, జులై 20, ప్రభాతవార్త**

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పిసీసీ సభ్యులు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెడ్ కేర్ అసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్న ప్రారంబించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ ఏమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలు చేయాలన్నారు. వర్షాలు పడుతున్నందుకు ప్రజలకు సీజనల్‌లో వ్యాదులు వ్యాపించే ప్రమాదం ఉందని, వ్యాదులు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ సమన్వయ కమిటి చైర్మన్ చింపుల సత్యనారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్, టీపీసిసి ప్రచార కమిటి సభ్యులు బీంభరత్, టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, జిల్లా కార్యదర్శులు మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి రాములు, చేవెళ్ల మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, తమ్మలి మాణయ్య, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకారం సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, గుండాల సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, చేవెళ్ల సర్పంచ్ శైలజ, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సుశాంత్, చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దేల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మల్రి రవీందర్‌రెడ్డి, జంగారెడ్డి, బాల్‌క్రిష్ణారెడ్డి, తలారి బిక్షపతి ముదిరాజ్, చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు బందారి వెంకట్‌రెడ్డి, మండల ఓబిసి అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్, సహకార సంఘం డైరెక్టర్‌లు దామోదర్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి ఎంపిటిసి గుండాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి : బిజెపి

**శామీర్‌పేట, జులై 20, ప్రభాతవార్త :** అర్హులైన పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, జగ్గంగూడ ఉపసర్పంచు బుద్ది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. జగ్గంగూడ గ్రామ బిజెపి శాఖ ఆధ్వర్యంలో నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర (బిఆర్ఎస్) ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు. ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం స్పందించాలని లేకుంటే సిఎం కెసిఆర్‌పై పోరాటాలకు ప్రజలు సిద్ధం కావటం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు టి.నరేందర్‌రెడ్డి, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి బి.నాగరాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు పి.మహేశ్‌గౌడ్, మండల ఓబిసి మోర్చ అధ్యక్షులు బి.లక్ష్మీనారాయణ, జగ్గంగూడ బిజెపి అధ్యక్షులు ఆర్.శ్రీకాంత్, పలువురు పాల్గొన్నారు.



జగ్గంగూడలో పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు కరపత్రాలను విడుదల చేసిన దృశ్యం

## కాంగ్రెస్‌పార్టీతోనే రైతులు, పేదలకు మేలు చేసే పథకాలు



చౌదరిగూడలో కాంగ్రెస్ సంక్షేమ పథకాలను తెలియజేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

**ఘట్‌కేసర్, జులై 20, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకు అవసరమైన పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని యూత్ కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త- తమిళనాడు యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సింధూజ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి సూచనతో ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజలకు అమలు చేసే సంక్షేమ పథకాలను నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం సింధూజ చేతుల మీదుగా రెండు లక్షల ప్రమాధభీమా కార్డులను పలువురు కార్యకర్తలకు అందజేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి బద్దం రుక్వర్దన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కార్యదర్శి బండ్లగూడెం క్రాంతి గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శుశాంత్‌గౌడ్‌లు స్థానిక నాయకులతో కలిసి పలు కాలనీల్లో డోర్‌టురోడ్ ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులు, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మాజీ వార్డుసభ్యులు పసులాది నర్సింగ్‌రావు, నాయకులు దావిద్‌రెడ్డి, గణేశ్‌నాయక్, వంశీయాదవ్, భాస్కర్, ధన్‌రాజ్, క్రాంతికుమార్, వంశీ, సాయి, పాండుచారీ, శ్రావన్‌నాయక్, భానుప్రకాష్, నరేశ్, వెంకట్, సందీప్, సాయి, దిలీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా సాబేర్‌అలీ

**ఘట్‌కేసర్, జులై 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక సంఘం కమీషనర్‌గా ఎండి.సాబేర్‌అలీ బదిలీపై వచ్చారు. గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ 9 నెలల పాటు కమీషనర్‌గా విధులు నిర్వహించిన పశ్య వేమనరెడ్డి పోచారం మున్సిపల్ కమీషనర్‌గా బదిలీపై వెళ్లారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జూలై 31 లోగా అధికారుల బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించడంతో రాష్ట్ర పురపాలకశాఖ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి ఇటీవల రాష్ట్రంలో 22 మంది మున్సిపల్ కమీషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు తుర్కయంజాల మున్సిపాలిటీ నుంచి ఎండి.సాబేర్‌అలీ బదిలీపై ఘట్‌కేసర్ కమీషనర్‌గా వచ్చారు. ఈసందర్భంగా ఆయన మేనేజర్ మల్రి అంజిరెడ్డితో పాటు సిబ్బందితో సమావేశమై పలు అంశాలపై సమీక్ష జరిపారు. మున్సిపల్‌లో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు పాలకవర్గంతో కలిసి కృషి చేస్తామని కమీషనర్ పేర్కొన్నారు.

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అడ్డుకోవటాన్ని ఖండించిన విక్రమ్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జులై 20, ప్రభాతవార్త :** కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించటానికి వెళ్తుండగ రాష్ట్ర ప్రభుత్వం (పోలీసులు) అడ్డుకోవటం దారుణమని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం బాటసింగారంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించటానికి వెళ్తుండగ రోడ్డున పోలీసులు అడ్డుకోవటం దారుణమని అన్నారు. కేంద్రమంత్రిగా, ఎంపిగా ఉన్న కిషన్‌రెడ్డి అడ్డుకోవటం సిగ్గుచేటని రాష్ట్ర ప్రభుత్వ తీరును విమర్శించారు. బిజెపి నాయకులను జిల్లాలో ఎక్కడి కక్కడ పోలీసులు అడ్డుకోవటం, ముందస్తుగ అరెస్ట్‌లు చేయటం, గృహనిర్బంధం అరెస్ట్‌లు చేయటం దారుణమని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కీసరలో సిఎం దిష్టిబొమ్మ దగ్ధం



కీసరలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసన తెలుపుతున్న బిజేపి నాయకులు

**కీసర, జులై20, ప్రభాతవార్త:**

బాటసింగారంలోని డబుల్ బెడ్‌రూంల పర్యవేక్షణ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేయగా గురువారం బిజేపి నాయకులు కీసర అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న బిజేపి నాయకుల అక్రమ అరెస్టులు చాలా దారుణమన్నారు. తెల్లవారు ఝాము నుండి బిజేపి నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి పార్టీ అధ్యక్షులు దేశం మల్లేష్‌గౌడ్, చీర్యాల ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్‌రెడ్డి, బోగారం ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు కొలిచెలిమి క్రిష్ణ, బండారి శ్రీనివాస్‌రెడ్డి, రాగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర పధాన కార్యదర్శిగా అందె మోహన్

**- ఉత్తర్వులు జారీ చేసిన ఆ పార్టీ జాతీయ కార్యదర్శి సురభి దివేది**

**షాద్‌నగర్, జులై 20, (ప్రభాతవార్త) :** యుత్ కాంగ్రెస్‌లో తనకుంటు ఓ ఒరవడిని సృష్టించుకొని అంచలంచలుగా ఎదుగుతున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు అందె మోహన్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి సురభి దివేది యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యలు నిర్వహిస్తున్న అందెమోహన్‌కు పదోన్నతి రావడం పట్ల పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందెమోహన్ మాట్లాడుతూ... తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ ఉన్నతికై మరింత కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా తన ఎదుగుదలకు నిరంతరం అండగా ఉంటున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని ఆయన పేర్కొన్నారు.

## గురుకుల్‌లో తరగతి గదులను పూర్తి చేయాలి

**ఘట్‌కేసర్, జులై 20, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల్‌లో అసంపూర్తిగా ఉన్న పాఠశాల తరగతి గదులను పూర్తి చేయాలని వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి కోరారు. గురుకుల్ విద్యాసంస్థ (జూనియర్ కళాశాల, హైస్కూల్)లో మంత్రి మల్లారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఏఇ జగపతితో కలిసి అసంపూర్తి నిర్మాణాలను ఆయన పరిశీలించారు. గదుల నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేసి విద్యార్థులకు గదులు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రజని, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, నాయకులు బర్ల హరిశంకర్, పల్లె విజయ్‌గౌడ్, నజీర్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా సన్నాహక సభను విజయవంతం చేయాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**మేడ్చల్, జులై 20, ప్రభాతవార్త :**

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆగస్టులో నిర్వహించబోయే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతానికై నేడు ఘట్‌కేసర్‌లో జరుగుతున్న మేడ్చల్ జిల్లా సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ కోరాడు. మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ భవణంలో జిల్లా సన్నాహక సదస్సు కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత సాధన కోసం మాదిగ జాతి చేస్తున్న పోరాటం చారిత్రాత్మకమైందని అన్నారు. ప్రజా స్వామ్య దేశంలో 29 ఏండ్లుగా పోరాటం చేయాల్సి రావడం దురదుష్టకరమని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇచ్చిన హామికి కట్టుబడి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనె ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశాడు. ఈ సభ విజయం కోసం ప్రతి మాదిగ బిడ్డ హజరై విజయవంతం చేయాలని కోరాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు పరుషరాం, ఎంఎస్‌పీ జిల్లా ఇంచార్జి రాంచందర్ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు చిరంజీవి మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు బాల నర్సింహ, నర్సింగ్, శివకుమార్, రమేష్ బాబు, స్వామి, నరేందర్, నాగరాజు, ప్రభాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి కెసిఆర్

**- వైఎస్సార్‌టీపీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం**



మీడియాతో మాట్లాడుతున్న ఎం.డి.ఇబ్రహీం

**షాద్‌నగర్, జులై 20, (ప్రభాతవార్త) :**

అరుగాలం కష్టించి దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని వైఎస్సార్‌టీపీ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ మాట మీద నిలబడే మనిషి అయితే రైతులకు లక్ష లోపు రుణామాఫీ చేస్తానన్న హామీని వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రూణమాఫీలపై చేసిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బ్యాంకులో రైతులు డిఫాల్టర్‌గా ముద్ర పడిపోతున్నారని ఆయన బాధపడ్డారు. ఈ రూణమాఫీలు అమలు కాకపోవడంతో బ్యాంకుల వారు రైతన్నల ఇండ్లపైకి వస్తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. అన్నం పెట్టె రైతన్నలపై డిఫాల్టర్ ముద్ర వేసిన ద్రోహిగా ముఖ్యమంత్రి కేసీఆర్ దేశచరిత్రలో నిలిచిపోతారని ఆయన ఆరోపించారు. ఇకనైనా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి రైతన్నలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదాంటే వచ్చే ఎన్నికల్లో రైతన్న కేసీఆర్‌కు తగిన బుద్ది చెపుతారని ఆయన హెచ్చరించారు. ఈ పమావేశంలో వైఎస్సార్ టీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులతో అసమర్థ పాలనను దాచిపెట్టలేరు : బిజెపి

**కందుకూరు, జులై 20, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీ అసమర్థ పాలనను కప్పిపుచ్చు కోవడానికే కేసిఆర్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని విపక్షాలపై నిర్బంధాలకు పాల్పడుతుందని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, ఎంపిపి మందజ్యోతిపాండు, మండల బిజెపి మాజీ అద్యక్షులు కొత్తగూడ సర్పంచ్ సాద మల్లారెడ్డిలు పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చే నిదులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇడ్లను కేంద్ర మంత్రిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుని హోదాలో పరిశీలించడానికి పయనమైన గంగాపురం కిషన్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను పురమాయించి అడ్డుకోవడం వారి దొల్లతనానికి నిదర్శనమని విమర్శించారు. కేసిఆర్ ప్రభుత్వానికి మాటలుతప్ప చేతలు కనిపించడం లేదని డబుల్ బెడ్‌రూం ఇండ్లను పేదలకు పంచకుండా కాలయాపన చేస్తుందని కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి వైపు రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని ధృమా వ్యక్తం చేశారు. అమరుల బలిదానాలపైన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో వారి అశలు అకాంక్షలకు అనుగునంగా బిజెపి పాలన అందిస్తుందని వారు పేర్కొన్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### -ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్

నందిగామ జూలై20,ప్రభాతవార్త :

మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని ఎంపిపి ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్ ప్రజలకు సూచించారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పాటు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొంటున్న నేపథ్యంలో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు.రైతులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు,విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దన్నాడు.పిల్లలు వర్షంలో ఆడుకోవడానికి బయలుకు వెళ్తుంటారని తల్లిదండ్రులు పిల్లలను గమనించాలని పేర్కొన్నారు.చేపల వేటకు వెళ్లే మత్స్యకార్మికులు జాగ్రత్తగా ఉండాలని,వాహనదారులు పరిమిత వేగం పాటిస్తూ ప్రయాణించాలని,తప్పనిసరిగా హెల్మేంట్,సిట్ బెల్ట్ ధరించాలన్నారు. ఉరుములు,మెరుములు వచ్చే క్రమంలో చెట్ల క్రింద ఉండోద్దన్నారు. పారుతున్న కాల్వను దాటుతూ..వర్షపు నీటిలో కొట్టుకుపోయి మృతి చెందిన బండోనిగూడ వ్యవసాయ మహిళ రైతు కూలీని ఆమె గుర్తు చేశారు.భారీ వర్షంతో ఎమైన అత్యవసర ఇబ్బంద్దులు తలెత్తితే వెంటనే రెవేన్యూ,పోలీస్ అధికారులకు సమాచారం అందించారు.

## భారీ వర్షానికి నందిగామలో ఇళ్లు ధ్వంసం

### -తృటిలో తప్పిన ప్రమాదం



నందిగామలో వర్షానికి ధ్వంసమైన పురాతన బంగ్లా

**నందిగామ జూలై20,ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి గురువారం మధ్యాహ్నం నందిగామకు చెందిన దివంగత పట్వారీ కృష్ణా రెడ్డి బంగ్లా పాక్షికంగా కూలీపోయింది. హనుమాన్ దేవాలయానికి వేళ్లే దారిలో ఉన్న ఇళ్లు కూలీపోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం సంబవించలేదు.ప్రమాద సమాచారాని తెలుసుకున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి అటువైపు నుండి ఎవరు వేళ్లకూడదని హెచ్చరికలు చేసూనత సహాయక చర్యలు తీసుకున్నారు.ప్రమాద సమయంలో బాట సారులు కాని వాహనదారులు కాని వెళ్లి ఉంటే ప్రాణాపాయం జరిగి ఉండేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఉలిక్కిపడ్డారు.ప్రమాదకరంగా మారిన పురాతన బంగ్లాను నెలమట్టం చేసి ప్రజల భయాన్ని తోలగించాలని అధికారులకు మొరపెట్టుకుంటున్నారు.

### కొత్త పాసుపుస్తకం రైతులు బీమా దరఖాస్తు చేసుకోవాలి

**తలకొండపల్లి జూలై20,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల రైతులు రైతు బీమా -2023 సంవత్సరం గాను కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు,మరియు గతంలో రైతు బీమా దరఖాస్తూ చేసుకొని రైతులు 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు రైతు బీమాను దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశం ఆగస్టు 5వ తేది వరకు ఉంటుందని కావున అందరూ వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జూలై20,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన వడ్డే శాంతమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి తన ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య,సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్,వార్డుమెంబర్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,శ్రీను,రమేష్,రవి కుమార్,వెంకటేష్ యాదవ్,నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి

తలకొండపల్లి జూలై20,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సాయిలుకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి చేతలు మీదుగా అందజేశారు.అంతకుముందు గాయకుడు సాయిచంద్ భార్య పదవి ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి వెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ...సాయి చందు ఆకస్మిక మరణాన్ని గుర్తించిన కెసిఆర్ ఆమెకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లక్ష్మిదేవి,రఘురాములు, సాయిలు,ప్రదీప్,తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం

### -పార్టీ అభ్యున్నతికి కృషి చేయండి

### -టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

జిల్లెడు చౌదరిగూడ, జులై 20,(ప్రభాతవార్త):

గ్రామాల్లో పార్టీ అభ్యున్నతి కోసం పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికి అండగా ఉంటామని ఆ పార్టీ రాష్ట్ర ప్రాధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాబోయే రోజుల్లో సైనికుల్లా పని చేయాలని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రతి పనికి అడ్డు తులుగుతు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు గ్రామస్తులు వివరించారు. బీఆర్ఎస్ నాయకులు అరచకాలు రాబోయే రోజుల్లో చెల్లవని ఆయన పెర్కొన్నారు. వచ్చే రోజుల్లో అందరికి బుద్ధి చెబుతామని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. బీసి సెల్ మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, సలీం, ధామోదర్, మల్లేష్, జితెందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యాదయ్య, బాల్‌రాజు. అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్



నందిగామ పోలీస్ స్టేషన్లో బిజెపి రాష్ట్ర నాయకులు



బిజెపి నాయకులను అరెస్టు చేసిన తలకొండపల్లి పోలీసులు



పోలీసుల సమక్షంలో బీజేపీ నాయకులు



అరెస్ట్ అయిన బిజెపి నేతలు

## పోరుబాటలో బిజెపి నాయకులు అరెస్ట్



బీజేపీ నేతలను అరెస్టు చేసిన పోలీసులు

**నందిగామ మండలంలో...**

**నందిగామ జూలై20,ప్రభాతవార్త :** బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపుమేరకు డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్ల నిర్మాణ పరిశీలనకు క్షేత్రస్థాయిలో బయలుదేరిన పలువురు రాష్ట్ర స్థాయి బిజెపి నాయకులను శంషాబాద్‌లో అరెస్టు చేసి నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అరెస్ట్ అయిన వారిలో బిజెపి రాష్ట్ర ఎస్టీసేల్ అధ్యక్షుడు హుస్సేన్ నాయక్,మైలర్‌దేవ్‌పల్లి కార్పొరేట్ తోకల శ్రీనివాస్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్‌లు ఉన్నారు.ప్రజల కోసం పోరాటం చేస్తున్న బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు.

**తలకొండపల్లి మండలంలో...**

**తలకొండపల్లి జూలై20,ప్రభాతవార్త :** అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గోతులను ఉద్యమాన్ని అపలేరని బిజెవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ అనిల్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు మేరకు బాటసింగారం అన్న మాచార్య కాలేజ్ వద్ద గల నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల క్షేత్రస్థాయి పరిశీలినకు వెళ్లకుండా ముందస్తు తలకొండపల్లి బిజెపి నాయకుల అక్రమ అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా నాయకులు శానమోని పాండు,బిజెవైఎం రాష్ట్ర నాయకులు నీలకంఠ పాండు,బిజెవైఎం కల్వకుర్తి అసెంబ్లీ పద్మ అనిల్ ముదిరాజ్,ఉన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, జులై 20,(ప్రభాతవార్త):** బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులు సరికాదని బీజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి అన్నారు. గురువారం బీజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మెరకు బాటసింగారంలో నిర్మించిన ఇండ్ల పరిశీలనకు వెల్తున్న బీజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన పెర్కోన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బీజెపి నాయకుడు, చౌదరిగూడ ఉప సర్పంచ్ అనిల్ ఉన్నారు.

**మాడ్గుల మండలంలో..**

**మాడ్గుల,జూలై20,ప్రభాతవార్త:-**మాడ్గుల మండలంలోని బిజెపి నేతలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఆ పార్టీ రాష్ట్ర ఆధ్యక్షులు,కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి హైదరాబాద్ నగరంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించాలని పిలుపు ఇవ్వడంతో జిల్లా కార్యవర్గ సభ్యులు దండు శ్రీనివాస్‌గౌడ్,కమలేష్,కాటంగౌడ్, నవీనగౌడ్,పెద్దయ్య యాదవ్,జగన్,జంగయ్య,శ్రీను,మధులను గురువారం తెల్లవారు జామున వారి ఇళ్లల్లోనే ఆదులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా దండు శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

**షాబాద్ మండలంలో..**

**షాబాద్, జూలై 20, ప్రభాతవార్త :** అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేపట్టిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా రోడ్లపైకి వచ్చిధర్నాలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం బీజేపీ నాయకులను ఎందుకు టార్గెట్ చేస్తున్నారంటూ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డబుల్ బెడ్‌రూం ఇండ్ల పర్యటన నేపథ్యంలో షాబాద్ పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుతం రాష్ట్రంలో నియంతపాలన సాగుతుందని, నియంతపాలనను త్వరలోనే ఫాంహౌస్‌కు పంపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు సురేష్ గౌడ్, రమేష్, శివ, శ్రీకాంత్, రామకృష్ణ ఉన్నారు.

**ఇబ్రహీంపట్నం మండలంలో..**

**ఇబ్రహీంపట్నం, జులై 20, ప్రభాతవార్త:** ముందస్తు అరెస్టులు చేయడం అంటే ప్రశ్నించే గొంతులను నొక్కడమేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త అశోక్ గౌడ్ విమర్శించారు.గురువవారం కేంద్ర మంత్రి, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపూరం కిషన్‌రెడ్డి రంగారెడ్డి జిల్లాలోని బాటసింగారంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించేందుకు పిలుపునిచ్చారు.అక్కడికి వెళ్లనున్న కొత్త అశోక్ గౌడ్‌ను హౌజ్ అరెస్ట్ చేశారు.అదేవిధంగా మంచాల, ఇబ్రహీంపట్నం,ఆదిభట్ల పోలీస్ స్టేషన్ల పరిధిలోని బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు..ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ముందు బిజెపి నేతలు ముందస్తు అరెస్టులపై నిరసనకు దిగారు.ఈ సందర్భంగా కొత్త అశోక్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించడానికి వెళ్తున్న నాయకులను అరెస్టులు చేయడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు.రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి,ఆదిభట్ల మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు మాట్లాడుతూ పేదలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.లక్షలాది మంది పేదప్రజలకు అండగా బిజెపి చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.మంచాల మండల వైస్ ఎంపిపి దన్నె భాషయ్య మాట్లాడుతూ బాటసింగారంలో అసంపూర్తిగా మిగిలిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి బయట పడుతోందనే భయంతో అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు.పోలీసులు ముందస్తు అరెస్టు చేసినవారిలో తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు తుల నర్సింహ్మా గౌడ్,రంగారెడ్డి జిల్లా ఎస్సి మోర్చ అధ్యక్షులు బచ్చిగల్ల బాబు,జిల్లా మిడియా సెల్ కన్వీనర్ అశోక్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్ లాల్,పాండాల జంగయ్య గౌడ్,ఓబిసి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్,నర్సింహ్మారెడ్డి,సిద్దగోని గణేష్,రావుల మహేష్,చివిరాల పాండు,నూకం రాజు,గడ్డం రాజేందర్ రెడ్డి తదితరులున్నారు.



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త అశోక్ గౌడ్‌ను హౌజ్ అరెస్టు చేసిన పోలీసులు



ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న బిజెపి నాయకులు

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ ధర్మం

### -మృతి చేందిన లక్ష్మారెడ్డి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

### -మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సూచన

చేవెళ్ల, జూలై 20, ప్రభాతవార్త

అపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవ దర్మమని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. చేవెళ్ల మండలం గుండాల గ్రామానికి చేందిన యాలాల లక్ష్మారెడ్డి అనారోగ్యంతో గత కోన్ని రోజుల క్రితం మరణించినందున గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరమర్శించి,లక్ష్మారెడ్డి కుటంబ సభ్యులకు 5 లక్షల రూపాయలను అందించారు. కుబుంబ యాజమాని అకాస్మాత్తుగా చనిపొయిన కుటుంబాన్ని మానవత్వంతో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆర్దికంగా ఆదుకోవడం దేవుడు ఆయన రూపంలో వచ్చాడని మృతుని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ ఏమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మృతుని కుంటుంబానికి అన్ని విదాలుగా అండగా ఉంటామని,మృతుని పిల్లలను ఉన్నత చదువులను చదివిపించే భాద్యత తీసుకుంటామన్నారు. కార్యకర్తలకు అండగా ఉండేందుకు నిరంతరం పాటుపడుతామన్నారు. ఆపదో ఎవరున్న ఆదుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. మానవ జన్మలో ప్రతి ఒక్కరికి సాయం చేయడంను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ సమన్వయ కమిటి చైర్మన్ చింపుల సత్యనారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్, టీపిసిసి ప్రచార కమిటి సభ్యులు బీంభరత్, టిపిసిసి అధికార ప్రతినిధి గౌరి సతీష్, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి,జిల్లా కార్యదర్శులు మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి రాములు, చేవెళ్ల మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి,తమ్మలి మాణయ్య, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకారం సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, గుండాల సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, చేవెళ్ల సర్పంచ్ శైలజ, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యువజన కాంగ్రేస్ కార్యదర్శి సుశాంత్, చేవెళ్ల మండల యువజన కాంగ్రేస్ అధ్యక్షుడు మద్దేల శ్రీనివాస్, కాంగ్రేస్ నాయకులు మర్రి రవీందర్‌రెడ్డి, జంగారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, తలారి బిక్షపతి ముదిరాజ్ పాల్గోన్నారు.

## ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ కుటుంబ సభ్యులపై చర్య తీసుకోవాలి

### -బాధితుల వేడుకలు

శంషాబాద్ జూలై20,ప్రభాతవార్త :

పెద్దతూప్ర గ్రామానికి చెందిన ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ ఆయన కుటుంబ సభ్యులు కలిసి తమపై దాడి చేశారని వారి నుండి తమకు రక్షణ కల్పించాలని వారి దాయాదులు కోరారు.గృహ నిర్మాణం జరుగుతున్న ఇంటికి డ్రైనేజీ పైపులు వేస్తుండగా తమపై కొడవలితో దాడి చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.సత్యనారాయణ ఇంటి పక్కన ఉండే ఆయ తోడల్లుడు యాదయ్య అతని తండ్రి పెద్ద కృష్ణయ్య భార్య సుజాత కూతురు స్వాతి మాట్లాడుతూ....పోలీస్ అధికారిని అహంభావంతో తమపై అకారణంగా దాడులు చేస్తున్నారని గతంలో కూడా రెండుసార్లు దాడి చేసిన పోలీసులు వారిపై చర్య తీసుకోకపోవడంతో మరింత రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్నారని వారు విలపించారు.తన తలపై కొడవలితో దాడి చేయగా తీవ్ర రక్తస్రావమైందని తన తండ్రి చేతి వేలు విరిగిపోయిందని యాదయ్య తెలిపారు.ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిఐగా పనిచేస్తున్న సత్యనారాయణ ఆయన భార్య సుజాత కొడుకులు మురళి సాయికిరణ్ నలుగురు కలిసి దాడి చేశారని వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులు అధికారులను కోరారు.జరిగిన సంఘటపై మానవ హక్కుల కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.



గాయాలను చూపిస్తున్న యాదయ్య కుటుంబ సభ్యులు

**ఇరు వర్గాలపై కేసు నమోదు : సిఐ శ్రీధర్ యాదవ్**

పెద్దతుప్ర గ్రామంలో యాదయ్య సత్యనారాయణ కుటుంబాల మధ్యన ఘర్షణ జరిగిన మాట వాస్తవమేనని ఇరువర్గాలు తమకు ఫిర్యాదు చేశారని శంషాబాద్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ కుమార్ తెలిపారు.ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు చేసిన ఆరోపణలో వాస్తవం లేదని ఇద్దరిపై కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు.

## గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### - కేశంపేట ఎంపిపి రవీందర్‌యాదవ్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ రవీందర్‌యాదవ్, తదితరులు.

షాద్‌నగర్, జూలై 20, (ప్రభాతవార్త) :

గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నారని కేశంపేట మండల ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేటలో రూ.1.56 కోట్ల నిధులతో నూతన పాఠశాల భవనానికి, సంతాపూర్ గ్రామంలో రూ.2లక్షలతో, కొత్తపేటలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనా నిర్మాణాలకు కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో, సర్పంచులతో కలిసి ఆయన భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అన్ని వర్గాల వారికి అండగా ఉండేవిధంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఎన్నో గ్రామాలను గ్రామ పంచాయతీలుగా తీర్చి దిద్ది ఆయా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. నేడు ప్రతి పల్లె ఎంతో అభివృద్ధి చెందుతూ వాటి ముఖచిత్రాలే మారిపోయాయని ఆయన అన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంకు తగిన గుణపాఠం చెప్పాలి

### -బిజెపి చేవెళ్ల మండల శాఖ కార్యదర్శి అత్తెల్లి ఆనంతరెడ్డి

చేవెళ్ల, జూలై 20, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వంకు తగిన గుణపాఠం చేప్పాలని, సమస్యలను పరిష్కరించాలని నీలదీస్తే అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసమని బిజెపి చేవెళ్ల మండల శాఖ కార్యదర్శి అత్తెల్లి ఆనంతరెడ్డి నీలదీశారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర అద్యక్షుడు కిషన్‌రెడ్డిని అరెస్ట్ చేసినందుకు నిరసనగా సిఎం కెసిఆర్ దిష్టిబోమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి చేవెళ్ల మండల శాఖ కార్యదర్శి అత్తెల్లి ఆనంతరెడ్డి డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించేందుకు వెళుతుంటే కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అద్యక్షుడు కిషన్‌రెడ్డిని అకారణంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారం దుర్వినియోగంకు పాల్పడుతుందన్నారు. ప్రజా సమస్యల కోసం ప్రశ్నించే నాయకులను బేదింపులకు పాల్పడుతున్న ప్రభుత్వాలకు గుణపాఠం చేప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అద్యక్షుడు పత్తి సత్యనారాయణ, పట్టణ అద్యక్షుడు బండారి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు అద్దెట్ల శ్రీనివాస్, కుంచం శ్రీనివాస్, అంజనేయులు గౌడ్, సుధాకర్‌రెడ్డి,మండల ఉపాధ్యక్షులు క్రిష్ణాగౌడ్, శర్వలింగం, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి మదుకర్‌రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు బిజెవైఎం క్రిష్ణామోహన్, ఐటి సెల్ మండల అద్యక్షుడు అభిషేక్‌రెడ్డి, బిజెవైఎం మండల ఉపాధ్యక్షుడు అభిలాష్‌బాబు, బిజెవైఎం నాయకులు జైసింహారెడ్డి, విష్ణువర్దన్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిజెపి చేవెళ్ల మండల శాఖ కార్యదర్శి అత్తెల్లి ఆనంతరెడ్డి

## వర్షంతో..కర్షకుల్లో హర్షం

### -జోరువానతో స్తంభించిన జన జీవనం



కురుస్తున్న వర్షాలకు వెనుతిరిగిన కూలీలు

నందిగామ జూలై20,ప్రభాతవార్త :

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.సోమవారం నుండి వాన ముసురుతో ప్రారంభమైన వర్షం వేగం పుంజుకుంది.వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి సక్రమంగా వానలు కురవకపోవడంతో రైతులు ఒకింత ఆందోళనకు గురయ్యారు.ప్రస్తుతం వర్షాలు విస్తారంగా పడడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.వరుణదేవుడు కరుణించడంతో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ భూముల్లో తేమ శాతం పెరిగింది.ఎడ తెరిపి లేకుండా వర్షాలు పడుతుండడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.వాగుల్లోకి వంకల్లోకి నీరు చేరింది.ఎడతెరిపి లేని వర్షం కారణంగా చిరువ్యాపారులు,దినసరి కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు.వర్షం రాకతో రైతుల మోఖాల్లో ఆనందం వేల్లివిరయడం ఒక ఎత్తైతే రేక్కాడితే గాని డోక్కాడ లేని నిరుపేద చిరువ్యాపారస్తులు,దినసరి కూలీల జీవితాల్లో చీకటి నింపిందనే చెప్పాల్సి వస్తుంది.

### గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి

**తలకొండపల్లి జూలై20,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే దీక్ష గురువారంతో 18వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా దామోదర్ ,రేణురెడ్డి,కృష్ణాజి,వడ్డే విజయ్,చంద్రయ్య, ముత్యాలు, అంజయ్య, జంగయ్య,రామకృష్ణ,దీక్షలో కూర్చున్నారు.ఈ కార్యక్రమంలో బొల్లి కృష్ణ,పవన్ వాల్మీకి,నరహరి,యాదయ్య,నాగయ్య,జేఏసి నాయకులు ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


### అప్రమత్తంగా ఉండాలి

**జిల్లెడు చౌదరిగూడ, జులై 20,(ప్రభాతవార్త):** ప్రస్తుతం ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగ ఉండాలని ఎంపిడిఓ మహెష్ బాబు గురువారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. గ్రామాల్లో శిథిలావస్థలో గల ఇళ్లలో ఉన్న ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో, డ్వాక్ర భవనంలో వారిని ఉంచాలని అన్నారు. అలాగె విద్యుత్ స్థంబాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఆయన పెర్కోన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఎదురైన సంబంధిత అధాకారులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

## కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండ

### - ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, జూలై 20, (ప్రభాతవార్త) :** బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఇటీవలే మండల పరిధిలోని చించోడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రుస్తుం రాములు ప్రమాదవశాత్తు మరణించడంతో గురువారం అతని భార్య మాధవికి పార్టీ సభ్యత్వం కింద మంజూరై 2 లక్షల ఇన్సురెన్స్ చెక్కును స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏదైనా కారణం చేత పార్టీ నాయకులు,కార్యకర్తలు మృత్యువాత పడ్డా వారి కుటుంబాలకి పార్టీ అండగ నిలబడుతుందని, ఆర్థికంగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని, ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ఎంతో దూర దృష్టితో ఆలోచించి ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండేలా చర్యలు తీసుకున్నారని ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిపొందిన కార్యకర్త కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మృతి చెందిన కార్యకర్త భార్యకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు.

# జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు

-భారీ వర్షానికి పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు
- ఇళ్ళలోకి చేరిన వరదనీరు
-నీటమునిగిన పంట పొలాలు -ఇబ్బందుల్లో ప్రజలు
-ప్రజలు అప్రుత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



భారీ వర్షానికి ఖాజాఅహ్మద్‌పల్లి వంతెనపై నుంచి ప్రవహిస్తున్న నీరు

**కొడంగల్,జూలై 20ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్,దౌల్తాబాద్,దుద్యాల మండలాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి. బుధవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షం ఏకధాటిగా కురుస్తుండడంతో పంట పొలాలు నీట మునిగాయి.మరోపక్క బాలాజీనగర్ ప్రాంతంలో వరదనీరు ఇళ్ళ లోకి చేరుకోవడంతో కాలనీవాసులు నానా ఇబ్బందులు పడ్డారు.ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఇళ్ళకే పరిమితమైయ్యారు.కాగా కొడంగల్ మండలంలో బుధవారం 20.3 వర్షపాత నమోదు కాగా గురువారం 17.6 వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.అలాగే బొంరాస్‌పేట మండలంలో 13,5 వర్షపాతం నమోదు కాగా దౌల్తాబాద్ మండలంలో 19.8 వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.అలాగే దుద్యాల మండలంలో 20.3 వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.ఇదిలావుండగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఆయా మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో పంటపొలాలు నీట మునిగాయి.అలాగే మండల పరిధిలోని చిట్లపల్లి-ఖాజాఅహ్మద్‌పల్లి గ్రామాల మద్యలో గల వంతెనపై నుంచి వరదనీరు ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాల మద్య రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. కాగా అటువైపుగా ప్రజలు వెళ్ళకుండా పోలీసులు,రెవెన్యూ సిబ్బంది కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.ఇదిలావుండగా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు బాలాజీనగర్ ప్రాంతంలో వరదనీరు ఇళ్ళలోకి చేరుకోవడంతో కాలనీవాసులు నా నా ఇబ్బందులు పడ్డారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ వార్డుల్లో పర్యటించారు. గురువారం వర్షాన్ని సైతం లెక్క చేయకుండా బాలాజీనగర్ ప్రాంతంలో పర్యటించి ఇబ్బందులపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతు భారీ వర్షాల కారణ:గా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలన్నారు.వర్షానికి తడిసిన విద్యుత్ స్దంబాలను,గోడలను తాకరాదన్నారు.అలాగే ఇనుప వైర్‌లపై గృహిణిలు బట్టలు ఆరవే యరాదన్నారు.అనంతరం కాలనీలో శిధిలావస్దకు చేరుకున్న ఇళ్ళ లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముమ్మరంగా చర్యలు తీసుకున్నారు.కాగా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సూచించారు.ప్రజలు ఇళ్ళలోనే ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు.శిధిలావస్దకు చేరుకున్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



బాలాజీనగర్‌లో ప్రాంతంలో పాటుకాల్వపై ప్రవహిస్తున్న నీటి ఉద్రుతి

**బొంరాస్‌పేట్ మండలంలో.**

**బొంరాస్‌పేట్,జూలై20,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా గత రెండురోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.బురాన్‌పూర్ చిన్నవాగు ప్రాజెక్టు అలుగుపారడంతో అలుగును చూసేందుకు సందర్శకుల తకిడిపెరిగింది.అలాగే మంహతీపూర్ గ్రామానికి కాగ్నలో వరదప్రవహం పెరగడంతో ప్రజలు,వాహనదారులు రకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పాడ్డాయి.మండల కేంద్రంకు దగ్గరలో ఉన్న మెట్లకుంట గ్రామానికి వెళ్ళే మట్టిరోడ్డు వర్షాలతో గుంతలు ఏర్పడి బురదగా మరడంతో పాదచారులు,వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



అలుగు పరుతున్న చిన్నవాగు ప్రాజెక్టు.



ఉధృతంగా ప్రవహిస్తున్న ఘాజీపూర్ వాగు.

**పెద్దేముల్ మండలంలో..**

**పెద్దేముల్,జూలై20,ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్దేముల్ మండల వ్యాప్తంగా వాగులు వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి.తాండూరు సదాశివపేట ప్రధానరోడ్డు మార్గంలో గల ఘాజీపూర్ వాగు గురువారం ఉదృతంగా ప్రవహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.వాహనదారులకు ఇబ్బందులుఏర్పాడి మంబాపూర్,కందనేల్లి మీదుగా తాండూర్‌కు చేరుకుంటున్నారు.నూతన వంతెన నిర్మాణం పనులు పూర్తయిన సంబంధిత అధికారులు,పాలకుల నిర్లక్ష్యం వల్లే అందుబాటు లోకి తీసుకురాకపోవడంతో వాహనాదారులకు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడంలేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో వేలం పాట



**శంషాబాద్ జూలై20,ప్రభాతవార్త :** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ మండలంలోని ఘాన్సీ మియా గూడ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం టెంకాల విక్రయం ,టెంట్ హౌస్,పూల డెకరేషన్‌కు సంబంధించిన వేలంపాటను గురువారం నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామ నాథ్ అధ్యక్షతన జరిగిన వేలంపాట కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా దేవాలయ శాఖ ఇన్స్‌పెక్టర్ మధుబాబు ,ఈవో వెంకన్న నిర్వహించారు.ఈ వేలం పాటలో మహబుబ్‌నగర్ ప్రాంతానికి చెందిన అరుణ్ కుమార్ నాలుగు లక్షల 82 వేల రూపాయలకు స్వాధీనం చేసుకున్నారు.టెంట్ హౌస్ అదే గ్రామానికి చెందిన నందు రెండు లక్షల 20వేల ఐదు వందలకు పూల డెకరేషన్ పవన్ కుమార్ 64 వేల రూపాయలకు వేలం పాటలు దక్కించుకున్నారు.ఒక సంవత్సరం పాటు వీరికి హక్కులు ఉంటాయి.ఈ వేలం పాటలో దక్కించుకున్నారు.ఒక సంవత్సరం పాటు వీరికి హక్కులు ఉంటాయి.ఈ వేటం పాట ద్వారా అమ్మవారి ఆలయానికి 7లక్షల 60వేల ఆదాయం సమకూరింది.కార్యక్రమంలో సర్పంచ్ దేవిక జగన్ గౌడ్,ఎంపిటిసి సభ్యుడు పూసలపాటి యాదయ్య గౌడ్,గ్రామపంచాయతీ సభ్యులు నీరటి నరేష్ ముదిరాజ్,దేపల్లే సుజాత మల్లేష్ గౌడ్,రవీందర్ గౌడ్,దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు,జిల్లా వెంకటేష్ ముదిరాజ్,మంచర్ల రాంబాబు,కుమ్మరి అనిత వెంకటేష్ తోక మహేందర్ గౌడ్, బందారి యాదయ్య, కో ఆప్షన్ నెంబర్,ఆలయ ప్రధాన అర్చకులు పగడాల శ్రీశైలం,దేవాలయ జూనియర్ అసిస్టెంట్ మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు అందజేయాలి

**-మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య**



**చౌడపూర్ జూలై20,ప్రభాతవార్త :** నిర్మాణం పూర్తయి మూడెళ్ళు అయినా రెండు పడకల గదుల ఇండ్లను అర్హులకు అందజేయకపోవడానికి కారణాలు ఏంటని రాష్ట్ర ప్రభుత్వాన్ని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య ప్రశ్నించారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిసన్ రెడ్డి పిలుపుమేరకు మండల పరిధిలోని అడవి వెంకటపూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మండల బిజెపి పార్టీ శ్రేణులు సందర్శించారు.బందయ్య మాట్లాడుతూ....డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి మూడేళ్లు కాక ముందే,అర్హులకు అందక ముందే శిథిలావస్థకు చేరుకున్నాయని,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా డబులల్ బెడ్ రూమ్ ఇండ్లు మారాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అర్హులున్నా వారందరికీ వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఇండ్ల పంపిణీల విషయంలో నిజమైన అర్హులను ఎంపిక చేయాలన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద నాయక్,మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,యువమోర్చా మండల అధ్యక్షుడు శరత్, శ్రీనివాసులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించారు.

## యువతకు ఉపాధి అవకాశం

**- బిసి సంఘం కన్వీనర్ రాజ్‌కుమార్**



రాజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న యువకులు.

**తాండూరు, జూలై 20, ప్రభాతవార్త :** తాండూరు ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందకు తనవంతు కృషి చేయడం జరిగిందని బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ తెలిపారు. తాండూరులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద ఫ్యాషన్, హోమ్, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ అండ్ కిరాణ హైపర్ విషాల్ మెగా మార్ట్ సంస్థలో స్థానికులకు ఉపాధి కల్పించి తన బాధ్యతను నిరూపించుకున్నారు. ఈ సందర్బంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. పట్టణంలోని మల్లప్పమడిగ సమీపంలో ఏర్పాటు చేస్తున్న విషాల్ మెగా మార్ట్‌లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో సంస్థ ప్రతినిధులతో మాట్లాడి సుమారు 45 మంది స్థానిక యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. మరోవైపు తమకు ఉపాధి కల్పించిన స్థానిక యువకులు గురువారం రాజ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-రెవెన్యూ డివిజన్ అధికారి విజయలక్ష్మి**

**ధారుర్ జూలై20,ప్రభాతవార్త :**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ డివిజన్ అధికారి విజయలక్ష్మి అన్నారు.గురువారం ధారుర్ మండల పరిధిలోని చింతకుంట వాగు,కొండాపూర్ ధర్మపురి వాగు,ధారుర్ బిసి హాస్టల్,దోర్నాల బ్రిడ్జి పరిశీలించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ...ప్రజలు ఎవరు కూడా కూలిపోయే స్థితిలో ఉన్న ఇంటి లోపల ఉండరాదని,అలాంటి ఇల్లు ఏమైనా ఉంటే వెంటనే కాలి చేసి సురక్షిత నివాసం,స్కూల్ బిల్డింగ్ గ్రామపంచాయతీ బిల్డింగ్‌ల్లోకి వెళ్లాలన్నారు. పంట పొలాలలకు వెళ్లే రైతులు ట్రాన్స్‌ఫార్మర్,కరెంట్ మోటార్స్ తో జాగ్రత్తగా ఉండాలి,అత్యవసరం అయితే తప్ప బైటకురాకూడదని సూచించారు.సిఐ రామకృష్ణ,తహసీల్దార్ భవనేశ్వర్,మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్,ఎంపిడివో చంద్రశేఖర్, ఎస్ఐ సంతోష్ కుమార్,రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వీరేష్ ఉన్నారు.



దోర్నాల బ్రిడ్జి పరిశీలిస్తున్న రెవెన్యూ డివిజన్ అధికారి విజయలక్ష్మి

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య

**షాబాద్, జూలై 20, ప్రభాతవార్త :**

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమెల్మ్యే కాలె యాదయ్య తెలిపారు. తిర్మలాపూర్, సోలిపేట్, అప్పారెడ్డిగూడ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని ఆయా గ్రామాల సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చాడు. పోలారం గ్రామ పంచాయతీలో రేషన్ డీలర్ లేన్నందున రేషన్ కోసం పక్క గ్రామాలకు వెళ్లవల్సి వస్తుందని ఎంపీటీసీ జముకమ్మ సభ దృష్టికి తీసుకువచ్చారు.ఏట్లఎర్రవల్లి గ్రామానికి బీటీరోడ్డు గుంతలమయంగా ఉందని వెంటనే రీబీటీ వేయాలని సర్పంచ్ పీసరి అనితారెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీపీ తెలిపారు. శుక్రవారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి అధ్యక్షతన వైస్ ఎంపీపీ జడల లక్ష్మిరాజేందర్‌గౌడ్, పీఏసీఎస్‌చైర్మెన్ చల్లా శేఖర్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్సింగ్‌రావు, ఎంపీడీవో అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ మధులతో కలిసి సభను నిర్వహించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ..... గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టాలన్నారు. వర్షాల కారణంగా ప్రజలు అవసరమైతే తప్ప బయటికి రావద్దని కోరారు. ప్రస్తుతం అయిల్ ఫాం సాగు ఉందని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్బంగా ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.... అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారిధిగా ఉంటూ తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడకుండా ఉండాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామపంచాయతీలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏవో వెంకటేశం, ఎంఈవో శంకర్‌రాథోడ్, వైద్యులు వరలక్ష్మి, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, స్రవంతి, ఏఈలు నరేందర్, శ్రీదివ్య, శారధ, ఏపీవో వీరాసింగ్, ఎంపీవో నర్సింలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీరాజ్ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

# కిచ్చన్నకు చేవెళ్ల పార్లమెంట్ జన నీరాజనం

-మా కోసం చేవెళ్ల ఎంపిగా పోటీ చేయాలి
-ప్రజా సేవకు పరితపించే కిచ్చన్నకు మద్దతు
-చేవెళ్ల పార్లమెంట్ టికెట్‌కు నీవు మాత్రమే అర్హుడివి?

**చేవెళ్ల, జూలై 20, ప్రభాతవార్త**

కెఎల్‌ఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి చేవెళ్ల పార్లమెంట్ జనం నీరానం పలికారు. గురువారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యేకిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేవెళ్ల, వికారాబాద్, తాండూరు,పరిగి నియోజకవర్గాల్లో పర్యటించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జనం కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నాయకత్వంను జనం కోరుకుంటున్నారు. అధికారంలో ఉన్న లేకున్న జనం సమస్యలను తీర్చడంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని మించిన మహనేత ఇంకోకరులేరంటూ ప్రజలు ముక్తకంఠంతో తమ వాణిని వినిపించారు. ప్రజా సేవకోసమే నిరంతరం పరితపించే కిచ్చన్నకు మాత్రమే తమ మద్దతంటూ అన్ని వర్గాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ప్రకటించారు. మా కోసం నీవు చేవెళ్ల ఎంపిగా పోటీ చేసే బాధ్యత నీదంటూ.. గెలిపించుకునే బాధ్యత మాదంటూ ప్రతి ఒక్కరు ప్రకటించడం విచిత్రం. ప్రతి ఒక్కరు కిచ్చన్నకు కోరుకుంటున్నారంటే జనంలో ఆయనకు గల పేరు ప్రఖ్యాతలు, అయన చేసిన సేవలు మాత్రమే. చేవెళ్ల నియోజకవర్గ వాసిగా నీరు చేవెళ్ల పార్లమెంట్ పరిదిలో నీవు చేసిన సేవలు ఎవరు కూడ మర్చిపోలేదని, చేవెళ్ల ఎంపిగా పోటీ చేసేందుకు నీరు మాత్రమే అర్హుడివంటూ ప్రజలు అయన చేసిన సేవలు కోనియాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపిలు ప్రతి ఒక్కరు కూడ పదవి వచ్చాకనే ఏదో చేయాలన్న తపనతో చేస్తున్నారు కాని మనస్పూర్తిగా మాత్రం సేవలు చేయడంలేదని, మీరు మాత్రం గత 30 సంవత్సరాల క్రితం నుండి ఇప్పటి వరకు ఏ పదవి లేకున్న జనం కోసం సేవలు చేయడమే పనిగా పెట్టుకుని నిత్యం ప్రజలకు ఏదో ఓ విధంగా సేవలు అందిస్నురు. ఆలాంటిది మీకంటే ఎవరికి అర్హత ఉందంటూ జనం తమ గోడును వెల్లగక్కారు. కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కోసం పార్లవెంట్ పరిధిలోని వివిధ పార్టీల నాయకులు,జనం కలిసి పని చేసేందుకు సిద్దంగా ఉన్నామంటూ ప్రకటించడం అయనంటే ఎంత అభిమానం ఉందో అర్దం చేసుకోవచు. జనం మనిషిగా కిచ్చన్నకు మంచి పేరును సంపాదించుకున్నారు. మీరు పోటీ చేయాకుంటే మీ ఇంటి ముందు ముకుమ్మడిగా అత్మహత్యలు చేసుకునేందుకు వెనుకాదేదిలేదంటూ అయన అభిమానుల ప్రకటించారు. కాంగ్రేస్ పార్టీ అభ్యర్దిగా పోటీ చేయాల్సిన భాద్యత మీదీ.. గెలిపించుకోవాల్సిన భాద్యత మాదంటూ జనం బహిరంగంగా ప్రకటించం అశ్చర్యానికి గురిచేసింది.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపిడిఓ లక్ష్మయ్య



జనగాంలో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఎంపిడిఓ.

**పెద్దేముల్,జూలై20,ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ లక్ష్మయ్య ప్రజలకు సూచించారు.గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని జనగామలో గుట్ట యాదయ్య, మంబాపూర్‌లో యాలటి శ్రీనివాస్,కందనేల్లిలో ఎల్లమ్మ ఇల్లు కూలిపోయాయి గురువారం ఎంపిడిఓ లక్ష్మయ్య కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు.వర్షాలు మరో రెండు రోజులు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పురాతన(పాత) ఇండ్లలో ఉండకూడదని,అవసరమైతే తప్ప ప్రజలు బయటలకు రావద్దని ఎంపిడిఓ సూచించారు.అలాగే కూలిన ఇండ్ల బాధితుల వివరాలను ప్రభుత్వానికి పంపించనున్నట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కందనేల్లి సర్పంచ్ మోహన్‌రెడ్డి,ఉపాధిహామీ టీఏ కృష్ణ,జనగాం పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్,బిఆర్ఎస్ నాయకులు ముకుందరెడ్డి,పాల్గొన్నారు.

## చైర్మన్ రజినికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**తలకొండపల్లి జూలై20,ప్రభాతవార్త :**

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా దివంగత ఉద్యమ గాయకుడు సాయిచంద్ సతీమని రజిని గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సాయిచంద్ చిగ్రపటానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యేతో పాటు ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూకం శేఖర్,బిఆర్ఎస్ నాయకులు మధు నరసింహ, రామచంద్ర, శ్రీశైలం,బాలరాజ్, తదితరులున్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి మల్లారెడ్డికి పాలకవర్గం వినతి



మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందిస్తున్న పూడూర్ గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు

**మేడ్చల్, జూలై 20. ప్రభాతవార్త :**

మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ పంచాయతీ అభివృద్దిని తగిన నిధులు కేటాయించాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ బాబు యాదవ్, పాలకవర్గ సభ్యులు మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. గురువారం మంత్రి నివాసానికి వెళ్లిన వారు పంచాయతీ పరిధిలోని పూడూర్, గోసాయిగూడ గ్రామంలో సీసీ రోడ్లు, వ్యాయామశాల, దేవాలయాలు, కుల సంఘాల భవణాల నిర్మాణానికి సహకారం అందించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజశేఖర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బాబు యాదవ్, ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు శ్రీకాంత్, శశికుమార్ యాదవ్, నాయకులు శంకర్, నాగేష్, సుధాకర్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇడబ్ల్యుఎస్ కాలనీ ఇళ్ల క్రమబద్ధీకరణను పరిష్కరించాలని వినతి

**-డీసీని కలిసిన వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి**

**ఘట్‌కేసర్, జూలై 20, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో ఇళ్ల క్రమబద్ధీకరణ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా డిప్యూటి కలెక్టర్/లా అధికారి చంద్రావతికి వినతిపత్రం అందజేశారు. మంత్రి మల్లారెడ్డి ఆదేశాల మేరకు ఆయన డిప్యూటి కలెక్టర్‌ను కలిసి ఎకనామికల్ వీకర్ సెక్షన్ కాలనీ ఇళ్ల రెగ్యులరైజేషన్ సమస్యపై తెలియజేశారు. ఇళ్లు రిజిస్ట్రేషన్లు కావడం లేదని ప్రజలకు న్యాయపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమస్య పరిష్కారం చేయాలని ఆయన కోరారు. మాధవరెడ్డి వెంట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు శౌకత్‌మియా, నాయకులు ఎండి.నజీర్, ప్రణయ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై రమేశ్‌కుమార్

**దౌల్తాబాద్, జులై 20 ప్రభాతవార్త :** కురుస్తున్న భారీ వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దౌల్తాబాద్ ఎస్సై రమేశ్‌కుమార్, దౌల్తాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ అధికారులు తెలిపారు. గురువారం వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు తడిసిన విద్యుత్ స్తంభాలు, గోడలను తాకరాదన్నారు. విద్యుత్ షాక్‌తో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. పురాతన ఇళ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యామ్నాయ మార్గలను ఎంచుకొని సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. రైతులు వ్యవసాయ పొలాల్లో తడిసిన స్టార్టర్‌లు, బాక్స్‌లను ముట్టుకోవద్దు అన్నారు. చిన్న పిల్లలు, ఈతరాని వారు ఎట్టి పరిస్థితుల్లో చెరువుల్లోకి ఈతకు వెళ్లరాదన్నారు. వాహనదారులు ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి నీరు నిలిచి ఉండటంతో ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- బీఆర్ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జగతి అశోక్**

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ కొడంగల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జగతి అశోక్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు, కార్మికులు, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాలు కురుస్తుండటంతో విద్యుత్ స్తంభాలు, గోడలను తాకరాదన్నారు. వాగులు, వంతెనలపై నుంచి దాటేందుకు ప్రయత్నించడం ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు

## నూతన ఎస్ఐగా కాశీనాథ్ బాధ్యతలు స్వీకరణ

**పెద్దేముల్,జూలై20,ప్రభాతవార్త :** పెద్దేముల్ నూతన ఎస్ఐగా కాశీనాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న పోలీస్‌లకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మండలంలో ప్రజలకు ఎలాంటి సమస్యల ఉన్న పోలీస్ స్టేషన్ మొబైల్ నంబర్ 8712670053 నంబర్‌కు ఫిర్యాదు చేసి తమ సమస్యను వివరించగలరని ఎస్ఐ కాశీనాథ్ కోరారు.

## అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు

**-ఎస్సై రవిగౌడ్ సన్మాన కార్యక్రమంలో నాయకులు**



ఎస్సై సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్

**కొడంగల్,జూలై 20ప్రభాతవార్త**

విధి నిర్వహణలో అంకిత భావంతో ప్రజలకు సేవలందించే అధికారులకు సమాజంలో ఎల్లప్పుడు మంచి గుర్తింపు ఉంటుందని వివిధ పార్టీల నాయకులు మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, ఎండీ.యుసుఫ్, కొడంగల్ నయ్యూం,కృష్ణంరాజు తదితరులు అన్నారు.కొడంగల్ ఎస్సై విధులు నిర్వహిస్తు దోమ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా బదిలీ వెళ్ళిన రవిగౌడ్‌కు వివిధ పార్టీల నాయకులు,పోలీసు సిబ్బంది గురువారం స్దానిక రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో ఏఎస్సై బాలకిషన్,హెడ్‌కానిస్టేబుల్ శివరాములుగౌడ్‌ల అద్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని,అయితే వారు విధి నిర్వహణలో అందించిన సేవలను ప్రజలు ఎల్లప్పుడు గుర్తించుకుంటారన్నారు.అదే కోవలో కొడంగల్ ఎసై గా రవిగౌడ్ తన 15 నెలల కాలంలో ప్రజలకు విశేష సేవలు అం దించారని,ఎలాంటి వివాదాలకు తావు ఇవ్వకుండా నిష్పక్షపాతంగా సేవలు అందించారని కొనియాడారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలతో మమేకమై చిన్నారి హత్య కేసును సైతం ఛేదించి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు.కార య్రక్రమంలో ఎస్సై రవిగౌడ్ మాట్లాడుతు శాంతిభద్రలకు పెట్టింది పేరు కొడంగల్ అంటూ ఇక్కడి ప్రజల అదరాభిమాలు తనకు ఎంతగానో అటక్టుకున్నాయి,ఈ ప్రాంత ప్రజల అభిమానం తన జోవితంలో గుర్తుంచుకుంటానన్నారు.అనంతరం వివిధ పార్టీల నాయకులు,పోలీసు సిబ్బంది ఎసై స రవిగౌడ్‌ను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సర్పంచ్ కాశప్ప,టీ.పకీరప్ప,షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**దౌల్తాబాద్, జులై 20 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం బాట సింగాపూరంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించేందుకు వెళ్తారని బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సతీశ్ ముదిరాజ్, కూరవెంకటయ్య, పకీరప్ప తదితరులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో పోలీసులతో అప్రజాస్వామికంగా అరెస్టులు చేయించడం సమంజసం కాదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు.

## సుగుణ స్టీల్ ఫ్యాక్టరీలో క్రేన్ పడి వ్యక్తి మృతి

**పరిగి జూలై20,ప్రభాతవార్త :** పరిగి మండల పరిధిలోని లక్ష్మిదేవి పల్లి దగ్గర ఉన్న సుగుణ స్టీల్ ఫ్యాక్టరీలో స్టీల్ లోడ్ చేస్తుండగా క్రేన్ పైన పడి ధారూర్ మండల చింతకుంట గ్రామానికి చెందిన డ్రైవర్ రాములు మృతి చెందాడు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని కుటుంబం సభ్యులు ఆరోపించారు.మాకు న్యాయం జరగాలని కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి అక్కడే బైఠయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.సుగుణ స్టీల్ ఫ్యాక్టరీలో ఇంతకుముందు కూడా చాలా అఘాత్యాలు జరిన ఎవరు పట్టించుకోవడం లేదని ఇక్కడ స్టీల్ ఫ్యాక్టరీ ఉన్నందువల్ల కాలుష్యానికి గురి అయ్యి ప్రజలు అనేక వ్యాధుల బరిన పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.